ఆంధ్రప్రభ

# సావిత్రిబాయి త్యాగాలు మరవలేనివి



మాట్లాడుతున్న అరుణ

**మధిర జనవరి 3 (ప్రభ న్యూస్):**

సావిత్రిబాయి పూలే త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి వైస్ ప్రిన్సిపాల్ రవి కళాశాల అర్థశాస్త్రం విభాగం అధిపతి జి. అరుణ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం విభాగం, ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి (మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శాస్త్రి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవి ప్రసంగిస్తూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులుగా ఖ్యాతి గడించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలిపారు. అర్థశాస్త్రం విభాగాధిపతి జి. అరుణ మాట్లాడుతూ విద్యార్థినిలు సావిత్రిబాయి పూలే లాంటి వారు చేసిన త్యాగాలను గుర్తుంచుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆమె సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి సుజాత సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధిపతి డాక్టర్.ఇందిర రాజనీతి శా విభాగాధిపతి అప్రోజ్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 04/01/2023, Edition: Khammam, Page: 5
Source : https://epaper.prabhanews.com/

**SAKSHI : DATED: 06.04.2023**

# జిజ్ఞాస పోటీలకు ఎంపిక

మధిర: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారు. 'శ్రీకృష్ణ దేవరాయల సాహితీ వైభవం'పేరిట ప్రాజెక్ట్‌ను తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.ఇందిర పర్యవేక్షణలో వి.రత్నకుమారి, పుల్లమ్మ, రాకేష్, నవీన్, సతీష్ రూపొందించగా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్.శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.